# మిసిమి

చింతనాత్మక సారస్వతం



మాసపత్రిక ఏప్రియల్ 2015 ₹ 25

# మిసిమి
మాసపత్రిక

"All that we are is the product of what we have thought"
*- Dammapada.*

సంపుటి 25 ఏప్రియల్ 2015 సంచిక 4

*ప్రధాన సంపాదకుడు*
చెన్నూరు ఆంజనేయ రెడ్డి

*సంపాదకుడు*
వల్లభనేని అశ్వినీకుమార్

*సహాయ సంపాదకుడు*
కాండ్రేగుల నాగేశ్వరరావు

*సాంకేతిక సహాయకులు*
పడవల ఉమాశంకర్, చేపూరి రమేష్,
మహమ్మద్ కుర్రాముద్దీన్ జీ షాన్, వెల్దండ రమేష్,
వేముల రాణి, సారిక నిర్మల,
నీలకంఠం నరసరాజు

*సంస్థాపక సంపాదకులు*
**రవీంద్రనాథ్ ఆలపాటి**

Printed & Published by
**Bapanna Alapati**
at **Kala Jyothi Process Pvt. Ltd.,**
1-1-60/5, R.T.C. 'X' Roads,
Musheerabad, Hyderabad - 500 020.
Ph. 040-27645536
E-mail : misimi_monthly@yahoo.in
www.misimimonthly.com
e-magazine : www.kinige.com/misimi

ప్రతి : ₹ 25 సంవత్సరానికి : ₹300
విదేశాలకు ప్రతి : $ 2.50 సంవత్సరానికి : $ 25

(Library of Congress Control Number)
LCCN 91-903060


## ఈ నెల...


కమ్మతెమ్మెరలు ..... 5
నేరేటి లంక ..... 7
– సాయి పాపినేని, జయశ్రీ నాయని
సాహిత్య విమర్శ పరమార్థం ..... 12
– ప్రొ. చందు సుబ్బారావు
కేశవరెడ్డి సంస్మరణ ..... 15
– కాండ్రేగుల నాగేశ్వరరావు
మారణకాండలో విరిసిన మానవత్వం ..... 21
– *గబ్బిట కృష్ణమోహన్*
బోయ కొట్టములు పంద్రెండు (కరణం బాల సుబ్రహ్మణ్యం పిళ్లె) ... 25
– *వి.రాజారామమోహనరావు*
జ్ఞానపీఠం పై స్త్రీలు ..... 30
– *మంతెన సూర్యనారాయణరాజు*
శిల్పంలో స్త్రీ ..... 33
– *సంజీవదేవ్*
తెలుగు గాథాకారులు ..... 39
– *ఆచార్య తంగిరాల వేంకట సుబ్బారావు*
కన్నడ ప్రసారభారతి ..... 47
– *డా॥ రాజేశ్వరి దివాకర్ల*
మిసిమి పాతికేండ్ల పండుగ ..... 51
– *నీలకంఠం నరసరాజు*
కృష్ణగిరి తెలుగు తేజాలు ..... 57
– *జి. చంద్రశేఖర్*
తెలుగులో సూక్ష్మికలు ..... 61
– *కొల్లూరు లావణ్య*
స్వాతంత్ర్యోద్యమం – మద్దూరు అన్నపూర్ణయ్య ..... 64
– *డా॥ సి.వి. రాజగోపాలరావు*
ఆకాశవాణి బాణి ..... 70
– *డా॥ పి.ఎస్. గోపాలకృష్ణ*
సంగీత గజారోహణ – కొచ్చెర్లకోట రామరాజు ..... 80
– *తనికెళ్ళ భరణి*
యడ్ల గోపాలరావు విజయయాత్ర ..... 83
– *డా॥ వేమలి త్రినాథరావు*
నిఘంటు నిర్మాణంలో వెలగా వెంకటప్పయ్య కృషి ..... 87
– *కొడాలి సుదర్శనబాబు*
సారంగపాణి పదములు ..... 90
– *కొచ్చెర్లకోట శ్రీలేఖ*
సాహిర్ గీతాలు ..... 93
– *డా॥ జె.పి. వైద్య*
పుస్తక పరిచయం ..... 96


*ముఖచిత్రం* : ద్రాక్ష సుందరి ... చిత్రకారిణి : మేరియా ఎస్టఫాన్
*రెండవ అట్ట* : ఇటాలియన్ పెలాజో
*మూడవ అట్ట* : స్పెయిన్‌లో మ్యూజియం
*నాల్గవ అట్ట* : అల్బేనియన్ దుస్తుల్లో బైరన్ ... చిత్రకారుడు : థామస్ ఫిలిప్స్

*వివరాలు 50వ పుటలో...*

"...సాహిత్య విమర్శ కట్టమంచి రామలింగారెడ్డిగారితో మొదలయ్యిందంటారు. అంతకు ముందు గిడుగు రామ్మూర్తి, గురజాడ వారి వ్యాసాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి...." అంటూ 'సాహిత్య విమర్శకు' కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కారం పొందిన రాచపాళెం చంద్రశేఖర రెడ్డి సాహిత్య విమర్శ పోకడలు, రాళ్ళపల్లి, పుట్టపర్తి వారి వాస్తవ మార్గం, తరువాత అభ్యుదయ మార్గం గురించి కూడా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అంతటితో ఆగక "... సాహిత్యంలో ఒక గుంపు గందరగోళం సృష్టించేందుకు శాయశక్తులా ప్రయత్నం చేస్తోంది. ఉద్యమం కాని దానిని ఉద్యమంగా ప్రచారం చేస్తున్నది..." అన్న మాటల్లో వాస్తవాన్ని కాదనలేము.

ఇక ఆధునికం – ఆధునికానంతర పదాలను విరివిగా వాడే గుంపులు కూడా ఉన్నాయి. వారికి సమాధానంగా "... అసలు సమాజం ఆధునికం కాకుండానే ఆధునికానంతరం అనటం అసంబద్ధమే..." అని గట్టిగా వాదించారు. "... జీవితంలో రాకుండా సాహిత్యంలో ఈ పోస్ట్ మోడర్న్ పోకడలు ఎలా సాధ్యం?..." అని నిలదీశారు. ఆ విధంగా ఆధునికం – ఆధునికానంతరం వాస్తవ ప్రాతిపదిక లేనివని తేల్చి చెప్పారు.

ఆధునికమంటే ఏమిటి? దీనికి సమాధానం మన 'గుంపులు' మోడర్న్‌కు అనువాద పదాన్ని తెస్తాయి. అలాగే ఆధునికానంతరం కూడా. అయితే తెలుగులో ఆధునిక సాహిత్యం ఏది? అంటే ముందు ఆధునికత అంటే తెలియాలి.

'అంతకు ముందు ఉన్న దానిని కాదనటం' ఆధునికత అని స్థూలంగా చెప్పవచ్చు. ఈ అర్థంలో రాచపాళెం వారి వాదన అక్షరాల సత్యమే కదా! అలాగే ఆధునిక సాహిత్యం కాని దానికి విమర్శ ఎక్కడ నుంచి వస్తుంది? 'అది' లేకుండా, ఆధునికానంతర సాహిత్యమని తాము రాసినదంతా దానికి ముడిపెట్టి ప్రచారం చేసుకోవటం కూడా చంద్రశేఖర రెడ్డి చెప్పినట్లు ఉద్యమం కానిదాన్ని ఉద్యమంగా ప్రచారం చేసుకోవటమే. ఈ బాధ తెలుగు వరకే పరిమితమా? అని ఇతర భాషా పండితులను ఎప్పటినుంచో అడుగుతూనే ఉన్నాము – ఇంతవరకు మాకు సమాధానం కాని, ఆ దిశలో వ్యాసాలు కాని రాలేదు.

సామాజిక జీవితం ఆధునికం కానిదే, ఆధునిక సాహిత్యం గురించి చర్చ, ప్రచారం కేవలం జుట్టుకు, బట్టలకే పరిమితమై పోతుంది కదా!



**– సంపాదకులు**

# నేరేటి లంక

*- సాయి పాపినేని & జయశ్రీ నాయని*

**జం**బూద్వేపే భరతవర్షే భరతఖండే మేరోర్దక్షిణ దిగ్భాగే ... పౌరాణిక సంప్రదాయంలో మన చిరునామా ఇలా మొదలౌతుంది. చారిత్రక వాస్తవాలని గ్రహించేందుకు వంశావళుల కాలనిర్ణయంతో బాటూ ఆనాటి భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడం కూడా అవసరం.

పురాణాల్లోని మౌలికమైన అంశాలు క్షత్రియ సంప్రదాయానికి చెందినవి. కనుక అవి క్షత్రియుల వాస్తవిక చరిత్రని సూచిస్తాయి. కానీ కాలక్రమేణా అవి బ్రాహ్మణ మతగ్రంధాలుగా రూపాంతరం చెందాయి. ఎన్నో అద్భుత గాథలు ప్రక్షిప్తాలుగా చొరబడ్డాయి. ప్రస్తుత మన్వంతరానికి చెందిన వంశానుక్రమణికల తేదీలు హరప్పా నాగరికత, ఆ తదనంతర సంస్కృతికి చెందినవిగా సహేతుకంగా నిరూపించబడింది. దానికన్నా ముందరి కాలానికి చెందిన వాస్తవాలను తెలుసుకోవాలంటే మనం ఆ అద్భుత గాధలను ఆశ్రయించక తప్పదు. ఇటువంటి ఐతిహ్యాలు పురాణాల్లోనే కాక వైదిక సంప్రదాయంలో కూడా ఉన్నాయి. కానీ వాటి ఆధారంతో చారిత్రక వాస్తవికతని నిరూపించడం హేతుబద్ధం కాదు. వంశానుక్రమణికలకు అనుబంధంగా, మన పురాణ సంప్రదాయంలోని భౌగోళిక సమాచారంలో కొంత చారిత్రక వాస్తవికత నిలిచి ఉంది. ప్రాచీన భౌగోళికాంశాలు, వాతావరణానికి సంబంధించిన వివరాల్లో పౌరాణికులకి, పురాణవేత్తలకీ ఆసక్తి కనపడదు. కొత్త ప్రదేశాలకు, స్థలాలకూ ప్రాచీన సంప్రదాయంలోని పేర్లు పెట్టడం జరిగినా ఆ మార్పులూ చేర్పులు సులభంగానే గుర్తించవచ్చు. భౌతిక పురాతత్వ సంస్కృతుల పరిధులు దాటకుండా, పురాణాల్లో ప్రస్తావించిన భౌగోళిక వివరాలు పరిశీలించడం ద్వారా కొంతవరకూ చారిత్రక నిజాలని వెలికి తీయవచ్చు.

**జంబూద్వీపం : అంటే నేరేడు చెట్ల లంక! :**

వంశావళుల్లో ఎందరో రాజులు, ఎన్నో వంశాలు. వాళ్లలో కొందరు మాత్రమే చక్రవర్తులుగా చెప్పబడ్డారు. చక్రవర్తి అనే పదానికి, 'జంబూద్వీపాన్ని అంతటినీ ఏకఛత్రం కింద పాలించిన రాజు' అనే అర్థం చెప్పవచ్చు. చారిత్రక యుగంలో అశోకుడు సమస్త జంబూద్వీపానికి చక్రవర్తిగా పిలువబడ్డాడు. కొన్ని ఈశాన్య రాష్ట్రాలు తప్ప అశోకుని రాజ్యం భారత ఉపఖండమంతా విస్తరించి కనిపిస్తుంది. కనుక జంబూద్వీపానికి భారత ఉపఖండమనే అర్థం చెప్పవచ్చు. కానీ పురాణాలు సూచించే కాలంలోని నాగరికత హరప్పా క్షేత్రానికే పరిమితమై కనిపిస్తుంది. ప్రాగ్‌హరప్పా యుగంలో, అంటే క్రీపూ. 3200కి ముందు కాలంలోని నాగరికత పరిధులను మరింత కుదించవలసి వస్తుంది. పురాణాల్లోని వివరాలనుబట్టి ఆనాటి భౌగోళిక జ్ఞానాన్ని అంచనావేద్దాం.

మన పురాణాల్లో భూమిని ఏడు ద్వీపాలుగా విభజించారు. అందులో జంబూద్వీపం, మనదైతే దాని చుట్టూ మరో ఆరు ద్వీపాలని సూచించారు. ముఖ్యంగా ద్వీపాల ఉనికిని గురించి శోధించిన పాశ్చాత్య మేధావులు, 'మనవి ఉత్త పుక్కిటి పురాణాలనీ, వాటిలో చారిత్రక సత్యం శూన్యమనీ,' అన్నారు. కొందరు పురాణాల్లో సూచించినది విశ్వాంతరాళాలకి చెందిన అలౌకిక ఖగోళ విశేషాలే కాని సహజ భౌగోళిక జ్ఞానం కాదన్నారు. వాస్తవానికి పురాణాల్లోని ద్వీపాల వర్ణనలను పరిశీలిస్తే అవి నిర్దిష్టంగా భూమిమీద కనిపించే ప్రకృతిని, వాతావరణాన్నీ సూచించేవే కానీ ఏవో నక్షత్ర మండలాల్ని గురించి కాదని గ్రహించవచ్చు. ఈ ఏడు ద్వీపాలూ భూతలంలో వివిధ ఖండాల చలనంవల్ల కాలగమనంలో వచ్చిన మార్పులని సూచిస్తాయనే ఆధునికులూ ఉన్నారు, వీరికి ఆధారం, 1912 లో ఆల్ఫ్రెడ్ వెజెనర్ అనే భౌగోళికశాస్త్రవేత్త ప్రతిపాదించిన ప్లేట్స్ టెక్టానిక్స్ సిద్ధాంతం. ఈ వాదం పూర్తిగా అసంబద్ధం. ఎందుకంటే జంతు పరిణామ దశల్లో మానవుడి ఆగమనానికి 5 కోట్ల సంవత్సరాల ముందే వివిధ భూఖండాలు ప్రస్తుత స్వరూపానికి వచ్చాయి. ఇక ఈనాటి వరల్డ్ మ్యాప్‌ని పక్కనపెట్టుకొని పురాణాల్లోని సప్తద్వీపాలు, మనకి తెలిసిన ఆసియా, ఐరోపా,

ఆఫ్రికా, ఉత్తర, దక్షిణఅమెరికాలు, ఆస్ట్రేలియా, అంటార్కటికా అనే సప్తఖండాలే అనేవాళ్లు లేకపోలేదు. చెప్పుకోడానికి బాగున్నా ఇది హాస్యాస్పదం. పై వాదాలని పక్కనపెట్టి, సప్తద్వీపాలు చరిత్రలో మన పూర్వీకులకి తెలిసిన కొన్ని ప్రాంతాలని సూచిస్తాయనే, ఎక్కువమంది ఆమోదించిన సిద్ధాంతాన్ని పరిశీలిద్దాం. కానీ ఈ కోవకి చెందిన మేధావులు కూడా సప్తద్వీపాల వివరాలని ఒక్కొక్కరూ ఒక్కొక్కవిధంగా ప్రతిపాదించారు. ముఖ్యమైనవి కింద పట్టికలో చూడవచ్చు.

| ద్వీపాలు | జంబూ | ప్లక్ష | కుశ | శాల్మలి | క్రౌంచ | శక | పుష్కర |
|---|---|---|---|---|---|---|---|
| ప్రాంతాలు | ఉత్తర భారతదేశం | బర్మా | ఇండొనేసియా దీవులు | మలేసియా | దక్షిణ భారతదేశం | ఇండోచైనా | చైనా మంగోలియా |
| | భారతదేశం | ఆసియా మైనర్ | ఇరాన్ | మధ్య ఐరోపా | పశ్చిమ ఐరోపా | గ్రేట్ బ్రిటన్ | ఐస్‌ల్యాండ్ |
| | భారతదేశం | గ్రీకుదేశాలు | అరేబియా తీరదేశాలు | సర్మేటియా | ఆసియా మైనర్ | స్కిథియా | తుర్కిస్తాన్ |

వీటిలో పురాణాల్లో సూచించిన భౌగోళిక, వాతావరణ విషయాలపై దృష్టికంటే 20వ శతాబ్ది మేధావుల భౌగోళిక జ్ఞానమే ఎక్కువ కనిపిస్తుంది. పురాణల్లోని షోడశ రాజచరిత్రలో కృత, త్రేతాయుగాల్లో జంబూద్వీపాన్ని పాలించిన 16మంది చక్రవర్తుల ప్రస్తావనలు ఉన్నాయి. మనం అనుసరించిన కాలక్రమం ప్రకారం వీరందరు క్రీపూ. 3200 నుంచి 2000 మధ్యకాలానికి చెందుతారు. అంటే వాళ్ళు పాలించిన జంబూద్వీపం హరప్పా నాగరికత క్షేత్రంగా భావించవచ్చు. సప్తద్వీపాల నైసర్గిక, వాతావరణ వివరాలను బట్టి వాటిని హరప్పా నాగరికత పరిసర ప్రాంతాలుగా గుర్తించడం సమంజసం. పురాణాలు, ఈ ద్వీపాల ఆనవాళ్లు చెప్పేటప్పుడు వాటి పరిసరాల్లో 'మేరుపర్వతం', 'క్షీరసాగరం' వంటి భౌగోళిక ప్రదేశాలను తెలుపుతాయి. కనుక ముందుగా ఆయా ద్వీపాల గుర్తింపుకు కీలకమైన మేరుపర్వతం, క్షీరసాగరాల ఉనికిపై అవగాహన అవసరం.

**మేరుపర్వతం :**

1966లో 'జాగ్రఫీ ఆఫ్ పురాణాస్' రచించిన ప్రొ. ఎస్ ఎమ్ అలీ వంటి ఆధునిక శాస్త్రజ్ఞులు మేరువు ఉప ఖండానికి ఉత్తరాన పామీర్‌ముడి ప్రాంతంగా అభిప్రాయపడ్డారు. పురాణాల్లోని మేరువు, మొట్టమొదటి మానవ సమాజాల ఉనికి, జంబూద్వీపమనే నాగరికతా క్షేత్రానికి నాభి వంటిది. అలాంటి మేరువు ఎక్కడో మారుమూల జనసంచారం లేని పామీర్ పర్వతాలపై ఉందంటే నమ్మలేము. పామీర్ ప్రాంతంలో సగటు ఉష్ణోగ్రతలు 7.0 to $8.3^0$ C. అంటే వ్యవసాయిక సమాజాలే కాదు సంచార పశుపాలక సమూహాలు సైతం స్థిరనివాసం ఏర్పరుచుకోవడం కష్టం.

ఉత్తరదిశాధిపతి కుబేరుడి నగరం పేరు 'అలకా'పురి. ఇది మేరువు పాదపీఠంపై ఉన్నదని సంప్రదాయం. గంగ ఉపనదుల్లో ప్రధానమైన అలకనంద హిమాలయాల్లో మానససరోవరం వద్ద పుట్టి ఉత్తరాంచల్ రాష్ట్రంలో గంగానది చేరుతుంది. కనుక మానసరోవర ప్రాంతాన్ని, మేరువుగా గుర్తించిన వాళ్లూ ఉన్నారు. కానీ పురాణాల్లోని అలకాపురి ఒక అభివృద్ధి చెందిన పట్టణం, సంపదకి నిలయం, వాణిజ్యానికి పేరుగన్నది. కనుక ఎక్కడో హిమాలయాల్లో ఉండటానికి అవకాశం లేదు. మొట్టమొదటి వ్యావసాయిక సమాజాలు అంటే నవీనశిలాయుగపు సమాజాలు సముద్రమట్టం నుండి 1000 మీటర్ల కంటే తక్కువ ఎత్తున కనిపిస్తాయి. కాబట్టి మేరువు ఉనికిని నవీన శిలాయుగపు స్థావరాలకు దగ్గరగా, వాణిజ్యాభివృద్ధికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో వెదకక తప్పదు.

అలకాపురి రాజు కుబేరుడు యక్షుడు. గంధర్వులకు అధిపతి. అత్యంత సంపన్నుడు. అతడు పుట్టుకతో అలకాపురికి చెందలేదు. పురుకుత్సుని కాలంలో సముద్రంలోని లంకను వదిలి, కొండల్లో కాపురం పెట్టాడు. ఆ అలకాపురికే మరికొన్ని పేర్లున్నాయి. అవి వసుస్థలి, వసుధర, ప్రభాస (ప్రభాసుడు అష్టవసువుల్లో ఎనిమిదవ వాడు).

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Misimi+April+2015**

* * *